క్లుప్తంగా

వరద బాధితులకు మెడికల్ కిట్లు


మెడికల్ కిట్స్ పంపిస్తున్న దృశ్యం

నరసాపురం: విజయవాడలో వరద బాధితులకు నరసాపురం మెడికల్ షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 486 మెడికల్ కిట్లు పంపించారు. నియోజకవర్గంలోని మెడికల్ షాపుల నుంచి వరద బాధితులకు అవసరమైన మందులు సేకరించి, వాహనంలో పంపించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నంశెట్టి నాగు మాట్లాడుతూ వరద బాధితులకు తమ వంతు సాయంగా ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కార్యక్రమంలో మావూరి చిన సత్యనారాయణ, అంజనా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాలచందర్‌కు ప్రశంసా పత్రాలు

పెనుగొండ: తెలుగు సాహిత్యంలో రచనలు చేస్తూ తెలుగు భాషాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న ఎస్వీకేపీ అండ్ పీవీ జూనియర్ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ బాలచందర్ సాదేకు సాహిత్య సంస్థలు ప్రశంసా పత్రాలు అందించి సత్కరించాయి. ఈ మేరకు సోమవారం డాక్టర్ బాలచందర్ పెనుగొండలో విలేకరులకు వివరాలు అందించారు. ప్రశంసా పత్రాలు అందుకున్న బాలచందర్‌ను ప్రిన్సిపాల్ కొల్లి సూర్యనారాయణ, కళాశాల పాలకవర్గం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

డ్రెయిన్‌లో సిల్టు తొలగింపు


మురుగు డ్రెయిన్‌లో సిల్టు తొలగిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: అధిక వర్షాల కారణంగా కొంతేరు రోడ్డు, అల్లూరి సీతారామరాజు కాలనీల్లో మురుగు డ్రెయిన్‌లో సోమవారం ప్రొక్లెయినర్‌తో సిల్టు తొలగించారు. సిల్ట్ తొలగించడంతో మురుగు నీరు గగ్గిపర్రు డ్రెయిన్‌లోకి పారుదలకు అవకాశం ఏర్పడింది. దొడ్డా శ్రీనివాసరావు, పాముల రజనీకుమార్, పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల చిన్నా పనులను పర్యవేక్షించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

యలమంచిలి: గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల బాలికల వసతి గృహంలో వాష్ రూమ్స్‌లో హిడెన్ కెమెరాలను పెట్టి యువతులను మనస్తాపానికి గురిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విప్పర్తి ప్రశాంతి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వాష్‌రూమ్స్‌లో హిడెన్ కెమెరాల సంఘటనలు తలచుకుంటే రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ లేదనే విషయం బహిర్గతమవుతుందన్నారు. ప్రభుత్వం, పోలీసుల పనితీరు అనుమానాలను పెంచే విధంగా ఉందన్నారు. కలకత్తా ట్రైనీ డాక్టర్ కేసు వలనే దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ కేసును కూడా సుమోటోగా స్వీకరించి విచారణ చేయాలని ఆమె కోరారు.

జన హృదయ నేతకు ఘన నివాళి

- పేదల గుండెల్లో పదిలంగా వైఎస్సార్
- వాడవాడలా మహానేత వైఎస్సార్ వర్ధంతి


నరసాపురం: వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఇతర నాయకులు


పాలకొల్లు అర్బన్: ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, ఆనందప్రకాష్, తదితరులు


ఆచంట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు కిషోర్, నాయకులు


యలమంచిలి: మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

నరసాపురం: పేదల గుండెల్లో మహానేత వైఎస్ రాజశేఖరెడ్డి ఎప్పటికీ పదిలంగా ఉంటారని మాజీ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలో ముదునూరి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించాయి. ముందుగా రైల్వే స్టేషన్ రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా స్టీమర్ రోడ్డు జంక్షన్‌కు వెళ్లి అక్కడున్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి పథకాలతో పేదలకు అండగా నిలిచారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు. పార్టీ కేంద్ర పాలక మండలి సభ్యుడు పీడీ రాజు, పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కామన బుజ్జి, సీనియర్ నేతలు చాగంటి సత్యనారాయణ, వైఎస్, షేక్ బులిమస్తాన్ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్‌ను ప్రజలు ప్రతీ క్షణం తలచుకుంటారన్నారు. వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, జెడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, మత్స్యకార నేత అంద్రాజు చల్లారావు, పార్టీ సీనియర్ నేతలు బర్రి శంకరం, బి.పూర్ణ, కావలి నాని, కౌన్సిలర్లు అడిదల శ్యామలశరత్, గోరు సత్తిబాబు, చిట్టూరి కృష్ణ, ద్వారాగంగా భవానీ, తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

మొగల్తూరు: తీర ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు పంచాయతీ కార్యాలయ సమీపంలోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేపీపాలెం సెంటర్‌లో సర్పంచ్ కడలి సోంబాబు, ఏఎంసీ చైర్మన్ కొల్లాబత్తుల రవి కుమార్, ఎంపీటీసీలు డీవీవీ సత్యనారాయణ, అల్లం అంజిబాబు, పేరుపాలెం నార్త్ కటికల సూర్యారావు, పాలా లక్ష్మణరావు, కాళీపట్నం పడమరలో కవురు ఆదినారాయణ, తూర్పులో కవురు పెద్దిరాజు, కొత్తోటలో సర్పంచ్ పడవల సత్యనారాయణ, ముత్యాలపల్లిలో రేవు రాంబాబు, శేరేపాలెంలో తన్నీడి గిరి, కొత్తపాలెంలో సర్పంచ్ లోకం నాగలక్ష్మి, తదితరులు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాపూజీ, సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ,వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు,నాయకులు కర్రి ఏసుబాబు , సంకు రాము, కుక్కల కృష్ణ మోహన్,గుబ్బల నారాయణమూర్తి, పడవల సత్యనారాయణ, కుక్కల మణి, పెద్దిరాజు, కొండా ఆదాము, యర్రమిల్లి గణపతి, తిరుమాని పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ, బోణం వెంకట్రావు, వర్ధనపు కాసు, బొలిశెట్టి బానుప్రకాష్, రుంకాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని 32 గ్రామాలలో సోమవారం మహానేత విగ్రహాలకు ఆయన అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడవిపాలెంలో వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీతో కలిసి మహానేత విగ్రహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వినుకొండ రవి, ఉచ్చుల స్టాలిన్, బుంగా జయరాజు, కుక్కల బాలచంద్రన్, చెన్ను విజయ్, పెచ్చెట్టి కృష్ణాజీ, మేడిది విజయ జ్ఞానమణి, మోకా నరసింహారావు, మంద హరికుమార్, గుడాల సురేష్, కడిమి బాలరాజు, వినుకొండ చిన్న, సిర్రా నాగరాజు, బొంతు వెంకట కర్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సృష్టికర్త వైఎస్సార్

పాలకొల్లు అర్బన్: ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎందరో పేదల ప్రాణాలు కాపాడిన మహనీయుడు డాక్టర్ వైఎస్సార్ అని మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు అన్నారు. పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు అందజేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగించిన మహనీయుడు డాక్టర్ వైఎస్సార్ అన్నారు.

భోజనాలు నాణ్యత లేదు

ప్రభుత్వాసుపత్రిలో రోగులకు సరఫరా చేసే భోజనం నాణ్యత లేదని పలువురు రోగులు వైఎస్సార్‌సీపీ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. కూరలు నాణ్యత లేదన్నారు. దీనిపై శేషుబాబు స్పందించి మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రోగులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, వైస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు, ఎంపీటీసీ చింతపల్లి సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.

యాళ్లవానిగరువులో...

యాళ్లవానిగరువు వైఎస్సార్ జంక్షన్‌లో మహానేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా ఇర్మియారాజు, నల్లి నాగరాజు, గంగిరెడ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ దిక్సూచి వైఎస్సార్

పేదలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన మహనీయుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లులో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను గుడాల గోపి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు ఇనుకొండ రవి, గంటా నరేష్‌బాబు, నాయకులు ఉచ్చుల స్టాలిన్, కుక్కల బాలచంద్రన్, చెన్ను విజయ్, సన్నిశెట్టి లీలా భగవన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వైఎస్సార్

పెనుగొండ: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల మనసుల్లో సంక్షేమ సారథిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతిని పోడూరు మండలం తూర్పుపాలెంలోని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పెనుగొండ మండలంలో డాక్టర్ వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల అధ్యక్షుడు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి (బాబిరెడ్డి), ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరక్టరు పోతుమూడి రామచంద్రరావు, జక్కంశెట్టి చంటి, గుబ్బల వీర బ్రహ్మం, కోట వెంకటేశ్వరరావు, కాండ్రేగుల సత్యనారాయణ, పిల్లి రుద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆచంటలో

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోరకుమార్ అన్నారు. సోమవారం ఆచంటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మనవర్తి విజయ్‌కుమార్, వస్కా ఉమేష్, గొడవర్తి కృష్ణకుమార్, గొడవర్తి చంద్రశేఖర్, తప్పెట్ల వెంకట్రావు, ఉల్లం రామానుజం, బాలిన వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

నరసాపురం రూరల్: దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అని పలువురు నేతలు పేర్కొన్నారు. మహానేత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నరసాపురం మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఆయన అభిమానులు, వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించి 15 ఏళ్లు అయినా ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరణీయుడిగా ఉన్నారన్నారు. లక్ష్మణేశ్వరం, వేములదీవి, రాజుల్లంక, కొప్పర్రు, కొత్తనవరసపురం, సీతారామపురం, పాతనవరసపురం, చిట్టవరం తదితర గ్రామాల్లో వైసీపీ నేతలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వాడవాడలా వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు


పెనుమంట్ర: పాలమూరులో మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెనుమంట్ర: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పెనుమంట్ర మండలంలో పలు గ్రామాలలో వైఎస్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా సోమవారం నిర్వహించారు. పెనుమంట్ర, పొలమూరు, మాముడూరు, మల్లిపూడి, ఎస్ ఇల్లిందలపర్రు, జుత్తిగ, ఆలమూరు, మార్టేరు, ఓడూరు గ్రామాలలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పెనుమంట్ర, ఆలమూరు, మార్టేరు ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, వైస్ ఎంపీపీ వాసంశెట్టి కిరణ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, ఎస్సీసెల్ అధ్యక్షుడు బుర్ర రవికుమార్, సత్యనారాయణరెడ్డి, కొవ్వూరు భాస్కర్‌రెడ్డి, కర్రి గోపాల్‌రెడ్డి, గుడిమెట్ల ఎల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మొగల్తూరు: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


మార్టేరులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ గౌరీ సుభాషిణి


పెనుమంట్ర: మల్లిపూడిలో ఒంటరి మహిళలకు ఆర్థిక సాయం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పెనుగొండ: ఇలపర్రులో మహానేతకు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి


పొన్నపల్లిలో ముంపు ప్రాంతాన్ని పరిశీలించి, అధికారులకు సూచనలిస్తున్న చైర్‌పర్సన్

నరసాపురం: అధిక వర్షాల కారణంగా పట్టణంలో ముంపునకు గురైన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె పట్టణంలోని 2, 3, 4 వార్డుల్లోని గోదావరి తీర ప్రాంతాల్లో పర్యటించారు. వార్డుల్లో వర్షపు నీరు నిల్వ ఉన్న చోట్ల పరిస్థితిని పరిశీలించారు. వెంటనే మోటార్లు ఏర్పాటు చేసి నీటిని తోడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీజీనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. స్వచ్ఛమైన తాగునీరు సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆమె వెంట ఏఈ సునీల్, మల్లాడి బుజ్జి, తదితరులు ఉన్నారు.

ఉధృతంగా గోదావరి


నరసాపురం వలందర్ రేవు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వశిష్ట గోదావరి

నరసాపురం: వశిష్ట గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నాలుగు రోజులుగా కురుస్తున్న విస్తృత వర్షాల కారణంగా పరిస్థితిలో మార్పు వచ్చింది. ఎగువ ప్రాంతం నుంచి గోదావరిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో సోమవారం నాటికి వలందర్ రేవులో రెండడుగుల మేర నీటిమట్టం పెరిగింది. దీంతో గోదావరి ప్రవాహ ఉధృతి పెరిగింది. మాధవాయిపాలెం రేవులో ప్రస్తుతానికి పంటు రాకపోకలు కొనసాగుతున్నాయి. నీటమట్టం మరింత పెరిగితే పంటు రాకపోకలు నిలుపుదల చేయొచ్చు. వలందర్ రేవు, లలితాంబ ఘాట్, అమరేశ్వర ఘాట్‌ల వద్ద మెట్లపైకి నీరు చేరింది. వలందర్ రేవులో పిండ ప్రదానం షెడ్డు నీట మునిగింది. ప్రస్తుతానికి ఎగువప్రాంతం నుంచి వచ్చి చేరుతున్న నీరు అంతే వేగంతో సముద్రంలో కలుస్తుంది. మత్స్యకారులకు గోదావరిలో వేట సాగించడం సాధ్యం కావడం లేదు. బోట్లకు లంగరు వేసి మత్స్యకారులు ఖాళీగా కూర్చున్నారు. రానున్న రెండు రోజుల్లో స్థానికంగా గోదావరి ప్రవాహ ఉధృతి, నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉంది.

రెచ్చిపోయిన జనసేన కార్యకర్తలు


ముదునూరి నివాసం వద్ద బైక్‌లపై డ్యాన్స్‌లు చేస్తున్న జనసేన కార్యకర్తలు

నరసాపురం: పట్టణంలోని గోదావరి గట్టుపై గల మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఇంటి వద్ద సోమవారం జనసేన కార్యకర్తలు అనుచిత ప్రవర్తనతో అల్లరి చేశారు. వివరాల్లోకి వెళితే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు వేడుక సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు బైక్‌ర్యాలీ చేశారు. ర్యాలీ ముగిసిన తరువాత కొందరు కార్యకర్తలు బైక్‌లతో నేరుగా ముదునూరి నివాసం వద్దకు చేరుకొని, ఆయన ఇంటి గేట్ వద్ద బైక్‌లు ఆపి రెచ్చిపోయారు. పెద్దగా కేకలు వేస్తూ, నినాదాలు, డ్యాన్సులు చేస్తూ,గేలి చేసే ప్రయత్నం చేశారు. వాటర్, మజ్జిగ ప్యాకెట్లు ఇంటి ఆవరణలోకి విసిరి గొడవ చేశారు. ఆ సమయంలో ముదునూరి ఇంట్లో లేరు. ఆయన ఇంటి వద్ద టెన్షన్ వాతావరణం నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అక్కడి నుంచి పంపించారు. ఉదయం కూడా ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. వైఎస్సార్ వర్ధంతికి నివాళులర్పించడానికి స్టీమర్‌రోడ్డు వద్ద గల వైఎస్సార్ విగ్రహం వద్దకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళుతున్న సమయంలో అంబేడ్కర్ సెంటర్ వద్ద జనసేన కార్యకర్తలు పెద్దగా నినాదాలు చేస్తూ వైఎస్సార్‌సీపీ శ్రేణులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. వెంట ఉన్న ముదునూరి కార్యకర్తలను వారించారు. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన అనేక మంది గతంలో ఇక్కడ ఎమ్మెల్యేలు, మంత్రులుగా పని చేశారు. వారు చాలా హుందాగా ప్రవర్తించారు. నరసాపురం చరిత్రలో ఎప్పుడూ కూడా ప్రతిపక్ష నేతల ఇళ్ల వద్ద అధికారపక్షం గొడవలు చేసిన సందర్భాలు లేవు.

1166 ఎకరాల వరి పంటకు నష్టం


రైతులతో మాట్లాడుతున్న మార్టేరు వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు

యలమంచిలి: మండలంలో సార్వా పంటకు 3542 ఎకరాల్లో వరి సాగు చేయగా భారీ వర్షాలకు 1166 ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైనట్లు ప్రాథమిక అంచనా వేశామని మండల వ్యవసాయాధికారి చిండులూరి దేవి చెప్పారు. ముంపునకు గురైన చేలను పరిశీలించి, రైతులకు సూచనలివ్వడానికి సోమవారం మార్టేరు వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు యలమంచిలి వచ్చారు. చేలలో ముంపు నీరు తీసిన తరువాత ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ చల్లాలని చెప్పారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎంపీ కృష్ణాజీ, డాక్టర్ వి.భువనేశ్వరి, డాక్టర్ వి.రోజా, వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.